పెళ్ళి అయిన
ఆమె
తన చిన్ననాటి
స్నేహితుడికోసం
ఎందుకు
ఎదురుచూసింది?

బొడసకుర్తి
సరోజాదేవి
కథ

# వలపు వెల్లువ

సాయంత్రం ఆరయింది.

వీధులన్నీ ట్యూబులైట్ల వెల్తురులో మెరిసిపోతున్నాయి.

ఆఫీసు వదలగానే రూము కొచ్చి కాఫీ తాగి వీధులంటపడటం నా హాబీ! ఒంటరిగాడినేమో— ఈ అలవాటు ఆటంకం లేకుండా సాగిపోతోంది.

నా గూర్చి నేనే, చెప్పుకోవాలంటే, అపాయంలేని మగవాడిని నేను.

అందాన్ని ఆరాధించి, తృప్తి పడతానే తప్ప ఆస్వాదించాలనే కోరికలేదు నాకు.

ఆడది అంటే నా దృష్టిలో నిర్మలతకీ, ఆత్మీయతకీ మారుపేరు!

ఆ సంధ్యాసమయంలో తృప్తిగా హుస్సేన్‌సాగర్ అందాలని చూస్తూంటే— ఇంతటి రమణీయమయిన ప్రకృతిని సృష్టించిన పరమాత్మకి ఎంతో ఋణపడి ఉన్నామనిపించింది నాకు.

నాలో ఏవేవో కోరికలు! ఒంటరిగా కాకుండా జంటగా వస్తే, ఇంకెంత ఆనందంగా ఉండేదో కదా అనే ఫీలింగ్ కలిగింది.

హుస్సేన్‌సాగర్ని చూస్తూ నించున్నాను.

నా మనసు మూలల్లో ఎక్కడో ఒక అస్పష్టమైన ఓ రూపం కదలాడుతోంది.

ఎవరామె?

నా శరీరాన్ని రెచ్చగొడుతూ— నా మనసుని జోకొడుతూన్న ఈ స్త్రీమూర్తి ఎవరు? అదే సమయంలో—

'దామూ' ఎవరో సన్నగా పిలిచినట్లయింది.



పిలుపా అది! నేను భ్రమ పడుతున్నానా?

ఆ గొంతు వీణా వాదంలా ఉంది.

"దామూ!" మళ్ళీ అదే గొంతు వినిపించే సరికి వెనక్కి తిరిగి చూశాను.

నన్ను సమీపిస్తూ ఓ ఇరవై ఏళ్ళ యువతి!

ఆమెని పరీక్షించి చూశాను.

అంతగా లావూ, సన్నమూ కాని పర్సనాలిటీ—

చెయ్యి తిరిగిన శిల్పి చెక్కిన శిల్పంలా ఉంది. నున్నటి చెక్కిళ్ళు? కాంతులీనుతూన్న కళ్ళు?

చిన్నినోరు — లక్కపిడతలా ఉంది! పెదాలెర్రగా మెరుస్తూన్నాయి. నున్నటి ఆమె మెడ చూస్తూంటే, కవులు వర్ణించే శంఖంలాంటి మెడ ఇదేనేమో అనిపించింది.

ఆమె నడుస్తూంటే నాట్యం చేస్తూన్నట్లుగా ఉంది?

ఎవరీమె? నాకింత వరకూ ఆమె తెలిసినట్లుగా లేదే? ఇంత అందగత్తెతో ఓసారి పరిచయం జరిగితే, జన్మలో మరచిపోగలమా?

"అలా చూస్తావేం? నన్ను గుర్తు పట్టలేదా? నేనూ... సరితని"

ఇంకా నా చూపులలో బ్లాంక్‌నెస్ గమనించిందేమో...

"నేను దామూ... గుంటూరులో మా ఇంట్లో అద్దెకుండే వాడివిగా! ఇప్పటి కయినా గుర్తొచ్చానా?"

నన్నెవరో చెళ్ళున కొట్టినట్లయింది... సరిత... ఆరేళ్ళ క్రిందటి మాట...

* * *

నేనప్పుడు కాలేజీలో చదివే వాడిని.

హాస్టల్ తిండి తినలేక— నా కోసం వేరే గది అద్దెకు తీసుకున్నాను.

ఆ ఇంటి యజమానికి ఇద్దరమ్మాయిలు— ఒక అబ్బాయి. పెద్దమ్మాయి హారితకి పెళ్ళయిపోయింది — అత్తారింట్లో ఉండేదట— నేనెప్పుడూ ఆమెని చూడలేదు. సరిత చిన్నది—

అప్పట్లో సరిత హైస్కూల్లో చదివేది?

ఏదో ఒకదాని కోసం ఎప్పుడూ నా దగ్గర కొచ్చేది — గంటల తరబడి మాట్లాడేది — వాళ్ళమ్మగారు చేసిన పిండి వంటలూ, టిఫిన్లూ తెచ్చిచ్చేది.

నాకూ అప్పుడే యవ్వనంలోకి అడుగెడుతూన్న రోజులు! తల్లిగానూ, చెల్లిగానూ మాత్రమే కాక ఆడదానికి మరోరూపం కూడా ఉంటుందని గ్రహిస్తూన్న రోజులు!

సరితతో మాట్లాడ్తూంటే నాకూ సరదాగానే ఉండేది!

ఆమెని చూస్తూంటే ఏదో చెయ్యాలనిపించేది— కానీ ఏం చెయ్యాలో కూడా తెలిసేది కాదు.

ఆమె చేతులు నా చేతులకి తగిలితే నాకు ఒళ్ళంతా జల్లుమనేది— కరెంట్‌షాక్ లాంటి ఆస్పర్శను నిగ్రహించుకోవడం కష్టం అయ్యేది!

నాకింకా బాగా గుర్తు!

ఒకసారి ఆమె ఎందుకో అలిగి, బుంగమూతి పెట్టింది— అసలే ముద్దుగా ఉండే ఆమె చిన్న నోరు మరీ ముద్దొచ్చింది.

తటాలున ముద్దు పెట్టుకున్నాను.

ఊహ తెలిశాక, తొలిసారిగా ఒక పరాయి ఆడదాన్ని పెట్టుకున్న ముద్దు అది!

నా శరీరం ఎక్కడో తేలిపోతున్నట్లయింది!

"ఛా! ఏంటిది? అమ్మతో

చెప్తానుందు!"

గులాబీ పువ్వులాంటి ముఖం మరింత ఎర్రబడగా తడబడుతూ పారిపోయింది సరిత.

విపరీతమైన భయం ఆవరించింది నన్ను!

ఒక్కసారిగా వానెత్తిమీద బిందెడు చన్నీళ్ళు గుమ్మరించినట్లయింది.

"అమ్మో! సరిత నిజంగానే వాళ్ళమ్మగారితో చెప్తుందేమో! ఏమవుతుందో, ఏమో?"

ఆ భయాందోళనలతో ఆ రాత్రికి నాకు జ్వరం ముంచుకొచ్చింది.

మర్నాడు కాఫీ తీసుకొచ్చిన సరిత నన్ను చూసి అల్లరిగా నవ్వుతూ అంది— "ఇంత భయమున్న వాడివి, అలా చెయ్యడమెందుకో?"

"సారీ సరితా!" మెల్లగా అన్నాను.

"చాల్లే! లేచి కాఫీ తాగు." అంటూ కాఫీ తాగించి వెళ్ళిపోయింది.

ఆ సంఘటనతో ఆగిపోతే ఆ ఇంట్లోనే ఉండేవాడినేమో!

అనుకోకుండా ఆ మర్నాడు కామన్ బాత్‌రూమ్‌లో మరోతప్పుచేశాను.

పరధ్యానంగా బాత్రూం తలుపులు తీసిన నేను లోపల సరితని నగ్నంగా చూసి నిశ్చేష్టుడినయ్యాను.

క్షణకాలమే చూసినా, ఆమె రూపు నాలో ముద్రించుకుపోయింది.

గాజులా మెరుస్తోంది ఆమె ఒళ్ళు! గులాబీ రెక్కలతో చేసినట్లుంది ఆమె ఒంటి రంగు!

ఇంత అందమైన శరీరాన్ని ఈ పాడుబట్టలతో ఎందుకు దాస్తోందా అనిపించింది.


ఏం చేసే వాడినో నాకే తెలియదు— సరిత 'అమ్మా' అంటూ కేకపెట్టకపోతే!

అంతే— ఒక్కదుగులో నా గదిలోకి ఒచ్చిపడ్డాను.

ఈసారి నా తప్పుని తప్పకుండా సరిత వాళ్ళ అమ్మగారి దృష్టికి తీసుకు వెడుతుంది అనిపించింది.

అరగంటలో రూముఖాళీ చేసి వెళ్ళిపోయాను.

అదే చూడడం సరితని ఆఖరి సారిగా! చూడాలనిపించక కాదు— చూసే



ఇష్టం

"ఏరా నానీ స్కూలుకెళ్ళనని మారాం చేస్తున్నావట. ఏం స్కూలంటే ఇష్టంలేదా?" అడిగాడు తండ్రి.

"లేదు నాన్నా స్కూలంటే ఇష్టమే కాకపోతే స్కూల్లో టీచర్ చేతిలోని బెత్తమంటేనే ఇష్టంలేదు" చెప్పాడు నాని.

—కె.వెంకటరామ అక్కయ్య (కంకిపాడు)

ధయిర్యంలేక!

* * *

ఆనాటి ఆ సరిత ఈనాడిలా దర్శనమిస్తూంటే నా కళ్ళు నేనే నమ్మలేకపోయాను.

మొగ్గదశలోనే నన్ను కవ్వించిన ఆమె— ఈనాడు పూర్తి స్త్రీత్వాన్ని సంతరించుకుని మెరిసిపోతోంది.

"నువ్వా!" నేను మాట్లాడింది ఒక్కటే మాట!

అయినా నా సంతోషమంతా ఆమాటలోనే వ్యక్తం చేశాననుకుంటా!

"చాల్లే! ఇప్పటికయినా గుర్తుపట్టావు! ఇప్పుడేం చేస్తున్నావు? ఎక్కడుంటు న్నావు?"

"ఏమండీ! ఈ మహానగరంలో ఓ మామూలు గుమాస్తాగా బతుకుతూన్నా!" ఒక్క మాటలో చెప్పాను.

"మా ఇంటికి వెళ్దాం, రా" అంటూ నన్ను లేవదీసి కారు దగ్గరకి దారి తీసింది.

"ఈ కారు..."

"మా వారిది! ఆయనో బిజినెస్ మాన్ ఇక్కడ!"

మెత్తగా సాగిపోతూంది కారు!

నా పక్కన సువాసన లీనుతూ గులాబీ పువ్వులాంటి సరిత...

ఆనాడు నాది తెలిసీ, తెలియని వయసు!

కానీ ఇప్పుడు నాకు స్త్రీ పురుష సంబంధాలు బాగా తెలుసు.

ఒకరి సన్నిధిలో— ఒకరి శరీరంతో—మరొకరు పొందే సుఖం నాకు ప్రాక్టికల్‌గా కాకపోయినా, థియరీటికల్‌గా తెలుసు.

అంత దగ్గరలో ఆమెని చూస్తుంటే నా రక్తం పరిగెడుతోంది.

చేయి చాపితే అందేంత దగ్గరలో ఉందామె!

కానీ ఉరకలెత్తుతూన్న నా కోరికకు కళ్లెం వేస్తోంది— ఆమె మెడలో మెరుస్తూన్న నల్లపూసల గొలుసు.

'ఈ సరిత పరాయి సొమ్ము' అని గుర్తుచేస్తోంది.

అనుకున్నది చెయ్యలేక— అలా అని నిగ్రహించుకోమాలేక సతమతమవుతూన్నాను నేను.

"ఏం దామూ? అంత సైలెంట్‌గా ఉన్నావ్? కామా, ఫుల్‌స్టాప్ లేకుండా మాట్లాడే వాడివిగా!" ఓరగా చూస్తూ అడిగింది సరిత.

అవును కదూ! ఏదో మాట్లాడాలి నేను— కానీ ఏం మాట్లాడాలి?

అదే అడిగాను ఆమెని.

"ఏదో ఒకటి— నీ ఇష్టం".

"ఏం మాట్లాడాలో అర్థంకావ డంలేదు— అదే ఆలోచిస్తున్నా" అన్నాను నేను.

"ఈ ప్రపంచంలో మాట్లాడడానికి వీలయ్యే సబ్జెక్ట్ దొరకలేదా నీకు? ఏదీ కాకపోతే చిన్నప్పుడు చదివిన 'ఆవు' పాఠం అప్పచెప్పు—" అలకతో పలికింది సరిత.

నవ్వొచ్చింది నాకు— పడీ పడీ నవ్వాను.

"అంత నవ్వెందుకు బాబూ? నేనేం

అన్నాననీ?'' బుంగమూతి పెట్టి అడిగింది.

''కాదులే— నీలాంటి అందమైన అమ్మాయి పక్కనుంటే 'ఆవు' పాఠం అప్పచెప్పడానికి నా చెవిలో పువ్వేం లేదు!'' నవ్వుతూనే అన్నాను.

''ఏమో దామూ! నాకు అలాగే కన్పిస్తావు'' సరిత అంది.

''అప్పుడు దాన్ని 'అసమర్థత' అంటారు— అచ్చ తెలుగులో 'చేతకాని తనం' అంటారు'' అన్నాను.

''ఏం చేతకాదుట ?'' ఎదురు ప్రశ్న వేసింది.

''ఏం చేతకాదో, ఏం చేతనవునో నీకు చేతలలోనే చూపించే వాడిని కొన్ని అడ్డు లేకపోతే,'' పొగరుగా చెప్పాను.

నా ధోరణి నాకే విచిత్రంగా ఉంది. ఆమె దగ్గర నా చనువుకి కారుణం నాకే తెలియట్లేదు.

ఆమె ముఖం ఎర్రబడింది— ఏదో చెప్పబోయి ఆగింది.

ఇంతలో ఓ బంగళాముందు కారాపింది— అదే వాళ్ళిల్లనుకుంటా?

''రా, దామూ'' దారి తీసింది సరిత.

గది నాలుగువేపులా చూశాను. గోడలకి వేలాడుతున్న ఆయిల్ పెయింటింగ్స్ హోదానీ, అభిరుచినీ కూడా చెప్తున్నాయి.

''చూస్తున్నావుగా! ఇదే మా ఇల్లు. ఓ హాలూ— ఓ బెడ్రూం— కిచెన్ కాక నాలుగు గదులు'' ఇంటి గురించి చెప్పింది సరిత.

—బెడ్రూం చూస్తుంటే నాకు స్వర్గలోకంలా అనిపించింది.

లైట్ బ్లూకలర్ లైటింగ్ లో, పాలరాతి పలకలతో మెరుస్తోంది.

ఆ గోడలకి ఉన్న చిత్రాలు చూస్తూంటే 'జీవితానికి పరమార్థం కామమే' అనిపిస్తోంది.

తల తిప్పి సరితని చూశాను.

ఆమె చూపు లెక్కడో ఉన్నాయి. ఆమె

## తుప్పు వదిలితే!



మనదేశం అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలోకి వస్తుంది. మనకు సహజ వనరులకు కరువు లేకపోయినా, వాటిని సరిగ్గా ఉపయోగించుకోవడం చేతకాకపోవడం వల్ల ఇంకా చాలా రంగాల్లో వెనుకబడి ఉన్నాం. రోడ్లు సరిగా లేకపోవడంవల్ల వాహనాలకు ఇంధనం ఎక్కువ ఖర్చుకావడం, టైర్లు త్వరగా పాడయిపోవడం వంటి ఎన్నో ఇబ్బందులకు మనం గురిఅవుతున్నాం. అలాగే ''తుప్పు'' మనదేశాన్ని పట్టి పీడిస్తున్న మరో సమస్య.

తుప్పువల్ల అనేక ఇనప వస్తువులు, పరికరాలు పాడయిపోయి, ఏటా మనదేశానికి 1500 కోట్ల రూపాయలు నష్టం వస్తోందట — తుప్పునుండి మనదేశాన్ని రక్షించటానికి ఎన్నో పరిశోధనాలయాలలో కృషి జరుగుతోంది.

—జూపిటర్

చూస్తున్నవైపు చూశాను.

ఓ యువతీ యువకుల చిత్రం అది!

ఆ అమ్మాయిని చేతుల్లోకి తీసుకుని, ఆమె తలఒంచి, ఆమె పెదాలతో, తన పెదాలు కలిపి అమృతాన్ని ఆస్వాదిస్తున్నాడు ఓ అబ్బాయి!

సగం మూతలుపడ్డ కళ్ళతో అతన్ని పెనవేసుకు పోతోందామె!

ఆ చిత్రాన్ని చూడగానే తటాలున నాకు సరితని ఎప్పుడో ముద్దు పెట్టుకున్న దృశ్యం మనసులో మెదిలింది.

ఆ క్షణంలో నేననుభవించిన మైమరుపు, పరవశత్వం నాకింకా గుర్తే! బహుశా ఆ జ్ఞాపకం నా జీవితాంతం నన్ను వెంటాడుతుందనుకుంటా!

మెల్లగా లేచి సరిత దగ్గర కొచ్చాను. మెత్తని ఆమె భుజాల మీద చేయివేసి నా వైపు తిప్పుకున్నాను.

ఆమె కళ్ళు ఎర్రగా ఉన్నాయి. పెదాలు ఉద్రేకంతో అల్లాడుతున్నాయి. శరీరం కొద్దిగా వణుకుతోంది.

ఆమెని దగ్గరగా తీసుకుని జుట్టులోనికి చెయ్యి పోనిచ్చి తల వెనక్కి ఒంచాను.

మరో చేయి ఆమె నడుము చుట్టూ పోనిచ్చి, దగ్గరికి తీసుకున్నాను. నా పెదాలతో ఆమె పెదాలు నొక్కి పట్టాను.

నా నాలుక ఆమె నాలుకని ముద్దాడుతోంది.

"బాగుందా?" గుసగుసగా అడిగాను.

"బాగుంది. కానీ నన్ను కాల్చేస్తున్నావు" నన్ను పెనవేసుకుపోతూ మత్తుగా అంది ఆమె.

"బాధ పెడుతున్నానా?" అంటూ ఓ క్షణం... ఆగాను.

"అప్పుడేకాదు— ఇప్పుడూ బాధపెడుతున్నావ్!" నాకు మరింతగా దగ్గరవుతూ పలికిందామె.

ఆమె గొంతులో ఏదో ఒణుకు! మనిషంతా ఒణికి పోతోంది— పడిపోతుందేమో!

తటాలున మరింత దగ్గరగా తీసుకున్నాను— మా పెదాలు మళ్లీ కలిశాయి.

నా ప్రాణం ఆమెలోకి పోతోంది— ఆమె ప్రాణం నాలోకి వేగంగా ప్రవహిస్తోంది.

నా చేతులు ఎక్కడికో పోతున్నాయి! తలఎత్తి ఆమె మెడ మీద ముద్దు పెట్టుకున్నాను.

వేడిగా ఉంది ఆమె ఊపిరి.

"దామూ! మైలవ్! ఏమిటిది? ఏం చేస్తున్నావ్ నన్ను?" పిచ్చిగా పలవరిస్తోంది సరిత.

ఆమె మాటలకి ఒకదానికొకటి సంబంధంలేదు. అయినా— నాకు అర్థం అవుతున్నాయి చిత్రంగా!

నేను ఏమవుతున్నానో నాకే తెలియట్లేదు.

ఏదో పిచ్చి కోరిక— ఏదో చెయ్యాలన్న ఆవేశం... నా శరీరం కాగిపోతోంది.

ఇది ప్రేమా? మోహమా? నాకేమీ అర్థం కావడం లేదు. నాకు తెలియని మూలాలు స్పృశిస్తున్నాయి నాచేతులు—

నా చర్యలకి రియాక్షను సరితలో గమనిస్తూన్న కొద్దీ నేను చెలరేగిపోతున్నాను.

ఏం చేశావో, ఎందుకింత ఆనందం కలుగుతోందో తెలియకుండానే ఆ అపూర్వానుభూతిలో కరిగిపోయాం మేమిద్దరం...

ఎక్కడికి తేలిపోతున్నాం? మత్తుగొలిపే ఈ పూల సువాసన, ఈ కోయిల గానం ఎక్కడివి?

"అమ్మా!" వంటామె పిలుపుకి ఉలికిపడి లేచింది సరిత— చీర సర్దుకుని వెళ్లింది.

నా నుండి విడి వడటం ఆమె కిష్టం లేనట్లు ఆమె ముఖమే చెప్తోంది— కానీ తప్పనిసరి!

తిరిగి ఒచ్చిన సరిత ముఖం ముడుచుకు పోయిఉంది.

"ఏమయింది?" అడిగాను నేను ఆత్రుతగా!

"మా ఆయన ఊరినుండి రాత్రికి ఒస్తున్నాడట— కబురు తెలిసిందట— అదీ ఫోను!" నిర్లిప్తంగా చెప్పింది సరిత.

ఒక్కసారిగా తెలివిలో కొచ్చాను.

"అవును కదూ! సరిత పెళ్ళయిన స్త్రీ! మరొకరి సొత్తు!"

ఇన్నాళ్ల నా బ్రహ్మచర్యాన్ని, ఓ పరాయి సొత్తుకోసం పాడుచేసుకుని తప్పు చేశానేమో అనిపించింది.

దిగ్గున లేచాను—

"ఏమయింది దామూ?" ఆత్రుతగా అడుగుతూన్న సరితని పక్కకి నెట్టి వెళ్లిపోయాను.

* * *


రెండు రోజులు ఊరంతా తిరిగాను— పిచ్చిపట్టినట్టుగా!

అంతా అయోమయం! గందరగోళం!

తిరిగి నా రూముకి ఒచ్చేసరికి లోపల ఒకఉత్తరం పడిఉంది.

లోకల్ పోస్టు!

విప్పి చూశాను— ముత్యాల్లాంటి



అక్షరాలు!

క్రింద సంతకం చూశాను— సరిత!

"నా దామూ!"

నాకు తెలియని స్వర్గ సుఖాన్నందించిన నా ప్రియతమా!

నువ్వు ఈపరికి నా గూర్చి ఏం ఆలోచిస్తూంటావో నాకు తెలుసు.

భర్త వెనకాల పిచ్చి వేషాలు వేసే నీతిలేని ఆడదానిగా జమవేస్తున్నావు కదూ!

కానీ నా ప్రాణమా!

ఈ సరిత అలాంటి నిగ్రహం లేని ఆడది కాదు. శీలం విలువ తెలియని అవివేకురాలు కాదు.

కానీ నువ్వంటే నాకున్న ఇష్టం ఈనాటిది కాదేమో!

ఇప్పుడు ఆలోచిస్తూంటే అనిపిస్తోంది— నా శరీరాన్ని నగ్నంగా చూసిన తొలి మగాడివి నువ్వు! ఆ క్షణం నుండీ నీ పట్ల ఓ సెంటిమెంట్! 'నేను నీదాన్ని' అనే ఓ అవ్యక్తమైన ఫీలింగ్!

నా పెళ్లి జరిగాక నా భర్త నన్ను ముట్టుకుంటూంటే— ఏ పరాయి మగాడో నన్ను ముట్టుకుంటున్నట్లుగా చికాకు— చెప్పలేని బాధ—

ఏ రోజూ నేను అతనితో సుఖపడలేదంటే నమ్ముతావా?

కట్టుకున్న భర్తతో సంసారజీవితం వ్యభిచారంలా అనిపించేది నాకు.

"దామూ! నిన్ను మళ్లీ చూసి నా ప్రాణం లేచొచ్చినట్లయింది— దొరకదని నిరాశపడ్డ పెన్నిధి నా ముందు నిలచినట్లయింది.

నా దామూ! నిజంగా నీ చేతులలో నేను పొందిన ఆనందం వర్ణించడానికి నాకొచ్చిన మాటలు చాలవు. అసలు అంతటి అపూర్వానందాన్ని ఈ వ్యర్థమైన పదాలతో వ్యక్తం చేయగలనా?

దేవుడికి అర్పించిన పువ్వులని మైలపర్చగలమా?

దామూ! నా దేవుడివి నువ్వు— నీకు సమర్పించిన ఈ శరీరం మీద మరో మగాడు— అతడు నా మెళ్లో తాళికట్టిన వాడే అవొచ్చుగాక— చేయి వేసినా సహించే శక్తిలేదు నాకు..

నీ స్పర్శ, నీ కౌగిలిలో నేను పొందిన అమర సుఖం నన్నింకా వెంటాడుతూనే ఉన్నాయి— నీ తలపులు నన్ను మైమరపింప చేస్తూనే ఉన్నాయి.

ఈ లోకపు నీతి సూత్రాల దృష్టితో ఆలోచిస్తే— నీ పట్ల నా ప్రేమ, అభిమానం అపరాధమే కావచ్చు!

కానీ నా ప్రాణమే నీ దయినప్పుడు, ఈ శరీరమూ నీదే నని నా అభిప్రాయం.

నాకిప్పుడు ఎంత తృప్తిగా ఉందో తెలుసా, దామూ?

నువ్వు ఎప్పుడయినా నన్ను గుర్తు చేసుకుంటే నా జన్మకదే చాలు.

నీ
సరిత

* * *

ఒక్కసారిగా దుఃఖం ముంచుకొచ్చింది.

"నాలో ఏం చూసి నన్నింతగా ప్రేమించావు?" ఆమె వివాదాన్ని చేసుకొనే అవకాశాన్ని పోగొట్టుకొన్న దౌర్భాగ్యానికి ఏడుస్తూ కూలబడ్డాను.